విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 13 ఆగస్టు 2024   8 పేజీలు

లబ్ధిదారుడికి న్యాయం చేయాలి

- 16 నుంచి రెవెన్యూ సదస్సులు
- భూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం
- 'ప్రజల వద్దకే పాలన' తరహాలో నిర్వహణ
- మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : నిజమైన లబ్ధిదారుడికి న్యాయం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో రెవెన్యూ సదస్సులపై జరిగిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి స్వామి పాల్గొని మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న భూ వివాదాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజల వద్దకే పాలన' తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ఈ నెల 15న ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అందులో భాగంగా ఆగస్టు 16వ తేదీ నుంచి 45 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని మంత్రి తెలిపారు. మరో 45 రోజుల్లో సమస్య పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని మంత్రి వివరించారు. నిజమైన లబ్ధిదారునికి న్యాయం జరగడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని, గ్రామాల్లో జరిగే రెవిన్యూ సదస్సుల దృష్టికి తీసుకొని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని ఈ సందర్భంగా మంత్రి రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మీ కోసంలో 80 నుండి 90 శాతం రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు రావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములు ఆక్రమణకు గురి కావడం జరిగిందని తెలిపారు.

పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష ఉండదు

- వీసీ ప్రొఫెసర్ మూర్తి
- ఏ.కే.యూ.లో యాంటి ర్యాగింగ్ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష నేటి సమాజంలో మరొకటి ఏమీ లేదని అందువల్ల ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపానికి గురి కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతమైన శ్రద్ధ కనబరచ వలసిన అవసరం ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. జాతీయ యాంటీ ర్యాగింగ్ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఏ.కే.యూ. సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ అధ్యక్షత వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ వ్యవస్థల్లోనూ, విద్యా సంస్థలలోనూ వెలుగు చూడకుండా అనేక విషయాలు జరుగుతూనే ఉంటాయని, అయితే వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా నాకు తెలియదు అని చెప్పడం చట్ట ప్రకారం సరికాదన్నారు. యాంటి ర్యాగింగ్ కు సంభంధించిన మూడు చట్టాలు మహిళల చేతుల్లోనే ఉన్నాయని, పరిచయాల పేరుతో ఈ ర్యాగింగ్ అనేది కొంత మేరకు ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కర్యాక్రమంలో ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించం

ఎస్పీ తుషార్ డూడీ

విశాలాంధ్ర - బాపట్ల : ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ప్రజలు వారి సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకుని, వ్రాత పూర్వకమైన అర్జీలను అందజేశారు. సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. భువివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 49 మంది ఫిర్యాదుదారులు ఎస్పీకి విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు. మహిళ సంబంధిత ఫిర్యాదులపై పోలీసు అధికారులు వేగంగా స్పందించాలన్నారు. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. సహృదయ భావనతో ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ , ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య పాల్గొన్నారు.

3లో

సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ నాయకుల పిలుపు

ట్రాఫిక్ కష్టాలు

4లో

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవంపై జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం పోలీస్ కవాతు మైదానంలో మైదానంలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. స్వాతంత్ర దినోత్సవంలో వర్షాలు కురిసినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ముఖ్యంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు, అధికారులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. జాతీయ పండుగ ప్రజలను అలరించేలా ఉండాలని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసుల కవాతు కనువిందు చేసేలా బృందాలు సిద్ధం కావాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా స్టాల్స్‌లో ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

19 ఏళ్లలోపు పిల్లలు, కిశోర బాలలకు డీవార్మింగ్ మందులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కలక్టరేట్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 20న అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో వీటిని ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

-విశాలాంధ్ర, ఒంగోలు :

వైసీపీ పాలనలో నిర్మాణరంగం కుదేలు

మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-సింగరాయకొండ రూరల్ : వైసీపీ పాలనలో నిర్మాణరంగం కుదేలైందని, జగన్ ఉచిత ఇసుక రద్దు చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సింగరాయకొండ మండలం కలికివాయ గ్రామంలో జరిగిన వడ్డెర ఆత్మీయ సమావేశంలో ఆయన అన్నారు. మంత్రి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను సైతం దారి మళ్లించిన ఘనుడు జగన్ రెడ్డెనని అన్నారు. మేం అధికారంలోకి వచ్చిన నెలలోనే ఉచిత ఇసుక పాలసీ తెచ్చామని, పేదల ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు టిడిపి హయాంలో భవన నిర్మాణ కార్మికులకు అందించిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య, కొండపి నియోజకవర్గ టిడిపి నేతలు మండలపు గాంధీచౌదరి, వల్లెపు రాఘవులు, పలువురు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్ కె కాశిం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి వినతిపత్రం అందించారు. సోమవారం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశా కార్యకర్తలకు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఏఎన్ఎంల నుండి వేధింపులు ఆపాలని ఆశా కార్యకర్తలకు నోట్సులు, రికార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ఎం పద్మావతి ఎస్ నరసమ్మ జె అరుణకుమారి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ రంగనాథన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక గ్రంథాలయం నందు సోమవారం గ్రంథాలయ పితామహుడు స్వర్గీయ ఎన్ ఆర్ రంగనాథన్ జయంతి గ్రంథపాలకుల దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకుడు కె సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఎన్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయ ఉద్యమానికి చేసేటువంటి సేవలు గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు.

విద్యార్థికి చిరు సత్కారం

విశాలాంధ్ర-తర్లుపాడు : విద్యలో రాణించి అనతి కాలంలో ఉద్యోగం సాధించిన పూర్వపు విద్యార్థి యక్కంటి ఈశ్వర రెడ్డిని లక్ష్మక్కపల్లి పాఠశాలప్రధానోపాధ్యాయుడు కశెట్టి వెంకట జగన్ బాబు చిరుకానుకతో సత్క రించే కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి జగన్ బాబు మాట్లాడుతూ ఎక్కంటి ఈశ్వర్‌రెడ్డి ఓబాయి పల్లెగ్రామానికి చెందిన వాడని, ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఉన్నత విద్యను అభ్యసించి సీఏ ఇటీవలపూర్తి చేశాడన్నారు.

ప్రారంభానికి ముస్తాబవుతున్న అన్నా క్యాంటీన్లు

- 15న ఒంగోలులో నాలుగు అన్న క్యాంటీన్లకు శ్రీకారం
- ఈపాటికే ఎమ్మెల్యే దామచర్ల, దాతల సహకారంతో అన్నదానం

విశాలాంధ్ర- ఒంగోలు : ఒంగోలు ప్రారంభానికి అన్న క్యాంటీన్లు ముస్తాబయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ ఈనెల 15వ తేదీన ప్రారంభం చేస్తున్నట్లు ఈపాటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. మొదటి విడతలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా ఒంగోలులో కర్నూలు రోడ్డులో ఒకటి, కొత్త కూరగాయల మార్కెట్ సెంటర్లో ఒకటి, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్లో ఒకటి, కలెక్టరేట్ సమీపంలో ఒకటి ప్రారంభించనున్నారు. పేదవాడు ఆకలితో అలమటించకూడదని లక్ష్యంతో చంద్రబాబు నాయుడు 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లను ప్రవేశపెట్టారు. తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు పరిశీలించిన అనంతరం ఈ అన్న క్యాంటీన్ల పథకానికి శ్రీకారం చుట్టారు. కేవలం ఐదు రూపాయలకే టిఫిన్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం భోజనం అందించనున్నారు. ఈ పథకం ద్వారా పట్టణాలకు పలు పనులు పై వచ్చే పేదలు, భవన నిర్మాణ కార్మికులు, కార్మికులు, ఆటోవాలాలు సమయానికి అన్నం తింటూ తమ ఆకలిని తీర్చుకున్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల పథకంలో అవినీతి జరిగిందంటూ, మొత్తాన్ని ప్రక్షాళన చేసి రాజన్న క్యాంటీన్లను మెరుగైన పద్ధతులను తెస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అన్నా క్యాంటీన్లను పూర్తిస్థాయిలో రద్దు చేశారు. ఆ నిర్మాణాలను వార్డు సచివాలయ కార్యాలయాలకు, ఇతర అవసరాలకు వినియోగించారు. పేదవాడికి పట్టెడు అన్నం దొరకకుండా కడుపులు కొట్టాడు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి ఐదు పథకాల సంతకాలలో ఒకటైన అన్న క్యాంటీన్లు కూడా పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లో ఆగస్టు 15 న ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుండి ఒంగోలులోని నాలుగు అన్న క్యాంటీన్ ల వద్ద టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తన సొంత నిధులు, దాతల సహకారంతో ప్రతిరోజు ఉచితంగా అన్నదానం చేస్తున్నారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి రాష్ట్రవ్యాప్తంగా 213 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తేవాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తుంది.

బాధితులకు తక్షణమే మేలు జరగాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : బాధితులకు తక్షణమే మేలు జరిగేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. మొత్తంగా 155 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమాయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులు ఈనెల 15 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదవుతున్న అర్జీలలో 60 శాతం రెవిన్యూకి సంబంధించిన సమస్యలే ఉండడంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 277 రెవెన్యూ గ్రామాలలో 45 రోజులపాటు ఈ సదస్సులు జరుగుతాయన్నారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులుగా గతంలో నియమితులైన జిల్లా అధికారులే సదస్సుల నిర్వహణ కొరకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు. రెవెన్యూ దస్త్రాలు, రెవిన్యూ గ్రామ మ్యాప్ లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలను అధికారులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, అటవీశాఖ, సర్వే ల్యాండ్స్ రికార్డుల, దేవాదాయ శాఖ అధికారులతో మండల స్థాయి బృందాలను నియమించాలన్నారు. రెవెన్యూ శాఖ నుంచి ఒకరు బాధ్యులుగా వ్యవహరించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు జారీచేసిన పట్టాదారు పాసు పుస్తకాలను తిరిగి తీసుకోవాలన్నారు. వాటి స్థానాల్లో ప్రభుత్వ చిహ్నంతో ముద్రించిన నూతన పుస్తకాలను వారికి పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. బాపట్ల జిల్లాలో సదస్సుల నిర్వహణపై పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమిస్తారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వాట్సాప్ లో ప్రత్యేక గ్రూప్ అధికారుల కొరకు ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ఉన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : మాదక ద్రవ్యాలు మరియు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ముఖ్యంగా వాటి దుష్ఫలితాలు తెలిసిన వైద్య సిబ్బంది, విద్యార్థుల పై వుందని ఈ దిశగా కృషి చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గా దేవి పిలుపు నిచ్చారు. నిషాముక్త్ భారత్ అభియాన్ ప్రతేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సాగర్ అధ్యక్షత వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. వివిధ రకాల అడిక్షన్లు ఇప్పుడు పట్టి పీడిస్తున్నాయని, యువత జీవన విధానంలో పాశ్చాత్య పోకడలకు పోవడం మంచిది కాదని డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్ అన్నారు. ప్రభుత్వం పెద్ద ప్రమాదాన్ని గుర్తించి కింద స్థాయి నుంచి అవగాహన కల్పించాలని సదస్సు ఏర్పాటు చేసిందని డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకరరావు ఉపదేశించారు. జిజిహెచ్‌లో సిబ్బంది పూర్తి అవగాహనతో వుండాలని సైకాయాట్రి విభాగంలో పూర్తి స్థాయిలో సిబ్బంది పని చేస్తున్నారని, మద్యం ఇతర అడిక్ట్లు కు గురైన వారు జిజిహెచ్‌లో వైద్యం పొందవచ్చు అని ఆర్ఎంఓ డాక్టర్ చెంచయ్య తెలిపారు. ఇంటిలో తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన వారి అలవాట్ల పై కన్నేసి ఉంచాలని నిరంతరం అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణమ్మ, పాల్గొన్నారు.

రుణం ఇప్పించండి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు తీసుకుంటున్నప్పుడు ఓ దివ్యాంగుడు కూడా గ్రీవెన్స్ హాలులోకి వచ్చారు. అతనిని చూసి జిల్లా కలెక్టర్ వేదికపైనుంచి కిందకు దిగివచ్చారు. సదరు దివ్యాంగునితో ప్రత్యేకంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తాను ఉలిచి గ్రామం నుంచి వచ్చానని, తన పేరు మేడా రామకృష్ణ అని కలెక్టర్కు చెప్పారు. ప్రస్తుతం ఆరు వేలు చొప్పున పెన్షన్ వస్తున్నదని, దానిని పదిహేను వేలకు పెంచేలా చూడాలని కోరాడు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా జీవనోపాధి కోసం ఏదైనా షాపు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు రుణం ఇప్పించాలని అతడు కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఝాన్సీలక్ష్మి, వరకుమార్, లోకేశ్వరరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్కూల్‌కు వాటర్ ఫిల్టర్ బహుకరణ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు కర్నూల్ రోడ్ నందు గల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో 12 వేల విలువ గల వోల్టాస్ వాటర్ ఫిల్టర్ మరియు స్వీట్స్ సుహరి ఫౌండేషన్ వారి అధ్వర్యం లో మేడికొండ మోహన్ చేతుల మీదుగా మెద లక్ష్మి శ్రీ స్పాన్సర్షిప్ తో స్కూల్ యాజమాన్యం అయిన రాజ్యలక్ష్మికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో భువనేశ్వరి, సుహరి ఫౌండేషన్ అధ్యక్షులు సాధనల సురేష్ బాబు, బండారుపల్లి రవితేజ, దాసరి శ్రీనివాస్, చిన్న, సురేష్, చైతన్య పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం

- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి అందే ఫిర్యాదులను పరిష్కారించుటకు కొరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను ఎస్పీ దామోదర్ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ/ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేధింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ఒంగోలు దిశా సీఐ షేక్ ఖాజావలి, ప్యానెల్ అడ్వొకేట్ బి.వి.శివరామకృష్ణ, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల పట్టణములోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, బోటనీ, కంప్యూటర్ సైన్స్ బోధించుటకు అతిథి అధ్యాపకులను దరఖాస్తులు చేసుకోవాలని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సావిత్రి తెలియచేసారు. సోమవారం ఈ సందర్భంగా కనీసం 55శాతం మార్కులు కలిగి ఎన్ ఈ టి/ ఎస్సేటీ, మరియు పిహెచ్డి ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, అర్హత కలిగిన వారు 21-08-2024 తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు. అప్లికేషన్స్ పంపుటకు ఆఖరి తేదీ 17-08-2024, కాంటాక్ట్ నెంబర్‌ను 6303794980 ప్రిన్సిపాల్ సంప్రదించవలసిందిగా కోరారు.

117జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : 117జీవోను రద్దు చేసి తదుపరి మాత్రమే పని సర్దుబాటు చెయ్యాలని అప్పటి వరకు ఈ ప్రక్రియను వాయిదా వేయాలని ఫ్యాప్టో సి యస్ పురం నాయకులు ఎంఈఓ-2 రాజాల కొండారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో ఉన్న ఉత్తర్వులు జివో 53 ప్రకారం సర్దుబాటు చెయ్యాలని, పీహెచ్‌సి వారికి మినహాయింపు ఇవ్వాలని, సర్దుబాటు ప్రక్రియను మానువల్‌గా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు షేక్ నాయబ్ రసూల్, జె వెంకట రావు, తోట శ్రీనివాసులు, షేక్ పాదుషా, పి మాలకొండయ్య, యన్ వెంకట రామయ్య, జి రామకృష్ణ, యన్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం తాటిచర్ల గ్రామ సమీపంలో ఆదివారం పేకాట ఆడుతున్న ఐదు మందిని కొమరోలు ఎస్సై మధుసూదన్‌రావు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వద్ద నుండి 3,080 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ రావు ప్రజలను హెచ్చరించారు.

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని నుచ్చుపొద గ్రామ శివారులో జోరుగా సాగుతున్న పేకాట శిబిరంపై సోమవారం దాడులు నిర్వహించి ఏడు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 12,880 రూపాయలు నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం సైదులు బాబు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సైదులు బాబు తెలిపారు.

సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ నాయకుల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : సెప్టెంబర్ నెలలో 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగు జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలో మల్లయ్య లింగం భవనం నందు ఆంధ్రప్రదేశ్ ముఠా హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బ్యారర్స్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వెంకటసుబ్బయ్య హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఠా రంగంలో పని చేయు కార్మికులకు ఎలాంటి చట్టాలు లేవని ఎన్నికలకు ముందు ముఠా కార్మికులకు కేరళ తరహా హెడ్ లోడ్ యాక్ట్ తెచ్చి సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని అనేక ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహించి రాజకీయ నాయకులకు అందరికీ తెలియజేయటం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు ఆ సమస్యపై ఊసే ఎత్తడం లేదన్నారు. హమాలీ కార్మికులకు ఎలాంటి ప్రమాద బీమా సౌకర్యం లేదన్నారు. ముఠా రంగంలో పనిచేయు కార్మికులకు అందరికీ కొత్త సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి బాగోగులు విచారించి న్యాయం చేయాలని కోరారు. సెప్టెంబర్ 1, 2 ,3 తేదీలలో జాతీయ సమావేశాలకు ముఠా కార్మిక సంఘం నుండి ఆర్థిక సహాయం అందించాలని అదేవిధంగా మూడో తేదీ జరుగు ప్రదర్శనకు వేలాదిమంది కార్మికులు హాజరుకావాలని ఆయన కోరారు. ముఖ్యంగా రాష్ట్ర సంఘం రాబోవు రోజుల్లో హెడ్లోడ్ కొరకు ముఠా సంక్షేమ బోర్డు కొరకు పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ముఠా కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి రవి, ఆర్ అంజిబాబు, ఎం కృష్ణ మహేషు, వియ్యపు నాగేశ్వరరావు, సుభాన్ నాయుడు, సిహెచ్ వెంకటేశ్వర్లు చౌదరి, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వీఓఏ తొలగింపు సరికాదు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో శ్రీషిరిడిసాయిబాబా గ్రామైఖ్య సంఘం వీఓఏ రాచూరి మాధవిను రాజకీయ కక్షతో తొలగించడం సరైన పద్ధతి కాదని సీపీఎం మండల కార్యదర్శి, టి.శ్రీకాంత్, సిఐటియు మండలకార్యదర్శి జి.బసవపున్నయ్యలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన నాగులుప్పలపాడు వెలుగు కార్యాలయంలో ఆసంఘంలోని 36 గ్రూపుల లీడర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించి ఏపిఎం హనుమంతరావుతో చర్చలు నిర్వహించారు. లీడర్లతో కలిసి వారు మాట్లాడుతూ గ్రూపు లీడర్లతో సంబంధం లేకుండా వీఓఏను మార్చడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. వెంటనే గ్రామంలో వీఓఏ పరిధిలో ఉన్న డ్రాక్రా గ్రూపుల లీడర్లు సభ్యులతో సమావేశం నిర్వహించి మెజారిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఏపిఎంకు వినతిపత్రం అందచేసారు.

ఫిర్యాదులు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలో ఈ నెల 16వ తేదీ నుంచి సెప్టెంబర్ 3 తారీకు వరకు అన్ని గ్రామ రెవెన్యూ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ వి.కిరణ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సులను షెడ్యూల్ ప్రకారం ఈనెల16న జంగంగుంట్ల 17న కందులాపురం 20న కంభం 1 22న ఔరంగాబాద్ 23న లక్ష్మీ కోట 24న రావిపాడు 27న హజరత్ గూడెం 28,29న చిన్న కంభం 30న లింగాపురం సెప్టెంబర్ 02న తురిమెళ్ళ 03న ఎర్రబాలెం. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యలపై ప్రభుత్వ భూములు ఏమేర అన్యాక్రాంతమయ్యాయి అందుకు బాధ్యులైన అప్పటి అధికారులెవరు అనే అంశాలను, అలాగే మండల స్థాయిలో వచ్చే ఫిర్యాదులను అక్కడికి అక్కడే పరిష్కరించడంతో పాటు వాస్తవ పరిస్థితిని ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, రెవిన్ ఇన్స్పెక్టర్, ఆయా గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ మరియు వక్ఫ్ బోర్డ్ శాఖ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, అవసరమేరా పోలీస్ శాఖ అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : గ్రామాలలో నిలిచి పోయిన రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిడిపి కూటమి నాయకులు కోరారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం నూతనంగా తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వేమూరి ఆదిలక్ష్మిని మర్యాద పూర్వకముగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో టీడీపీ నాయకులు సాధు కొండలరావు కోతి కోటేశ్వరరావు అట్లూరి అశోక్ కుమార్ మందపాటి వేణుబాబు గొర్రెముచ్చు చేజర్లయ్య జనసేన నాయకులు దాసరి వెంకటరావు సాయన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి రెవెన్యూ సదస్సులు : తహసీల్దార్

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల వ్యాప్తంగా ఈ నెల 16వ తేదీ నుంచి అన్ని గ్రామ రెవెన్యూ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ సిహెచ్ ఉష ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సుల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేశారు. 16న చినవరిమడుగు 20న చింతగుంపల్లి 21న గుంటుపల్లి 22న పెద్ద అలవలపాడు 24న గోసిగుండాల 27న తలకొండపాడు 29న పిచ్చిగుంటపల్లి 30న శంకరాపురం సెప్టెంబర్ 03న లక్ష్మక్కపల్లి 04న మారెళ్ళ 05న రామగోవిందాపురం 06న పెదవెర్లోపల్లి 10న వితలాపురం 11న ముద్దపాడు 13న నేరేడుపల్లి 17న వేపగుంపల్లి 18న బట్టుపల్లి 19న పెదవరిమడుగు 20న పోతవరం 24న పెద ఇర్లపాడు 25న చోటుగోగులపల్లి ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఏమేర అన్యాక్రాంతమయ్యాయి గుర్తించనున్నట్లు తెలిపారు

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల సిద్ధం పై స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం సోమవారం సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు, మూడు రోజులు శిక్షణా తరగతులను, ఎంపీపీ, ఎం మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యులు అక్కి దాసరి ఏడుకొండలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. మహాత్మా గాంధీ జి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇన్చార్జి ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు పలువురు పంచాయతీ కార్యదర్శులు శిక్షణ ఇచ్చారు. రేపు మంగళవారం బుధవారాల్లో కూడా ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని, అందరూ హాజరు కావాలని కోరారు. తొలుత పంచాయితీల అభివృద్ధిలో భాగస్వాములము అవుదామంటూ సభ్యులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పితామహుడు రంగనాథన్

విశాలాంధ్ర-ముండ్లమూరు : విషయ పరిజ్ఞానం కొరకు నిత్యం అన్వేషించి పరిశోధకుడిగా పేరు గడించి గ్రంథాలయాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ న్ని స్మరించుకోవడం మన అదృష్టమని స్థానిక గ్రంథాలయ పాలకురాలు వి.విజయ కుమారి కొనియాడారు. ముండ్లమూరులోని గ్రంథాలయంలో సోమవారం రంగనాథన్ జన్మదినోత్సవాన్ని, ఆయన సేవలకు గుర్తుగా లైబ్రరీ దేగా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని గ్రంథాలయానికి ఒక శాస్త్రాన్ని రూపొందించారు అన్నారు. లైబ్రరీ సైన్స్ రంగంలో దూర దృష్టి గల మార్గదర్శకుడు అని అన్నారు. ఎస్ ఆర్ రంగనాథన్ 1931లో గ్రంథాలయ శాస్త్రంలో ఐదు ప్రధానమైన సూత్రాల(ఫైవ్ లాస్) ను కనుగొని వాటిని ఉచితంగా ప్రచారం చేశారు. అలాగే గ్రంథాలయ శాస్త్రాన్ని అభ్యసించే నూతన విద్యార్థు లకు ఈ కోర్సులు విశేషంగా తోడ్ప డ్డాయి. డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రానికి, ఉద్యమానికి చేసిన సేవలను గుర్తించి ఆయనకు భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును సత్కరించిందన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెల్లంపల్లి, పెదఉల్లగల్లు బీడీసీఎల్ నిర్వాహకులు రావూరి సుధాకర్, తప్పెట దేవిడ్, పాఠకులు పాల్గొన్నారు.

17న ఎస్ఎంసీ ఎన్నికలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఈ నెల 8వ తేదీన జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో భాగంగా కొన్ని పాఠశాలలో వాయిదా పడిన సంఘటన తెలిసిన విషయమే. 17వ తేదీన వాయిదా పడిన ఎస్ఎంసి ఎన్నికలు జరుగుతాయని ఎంఈఓ సామ్యూల్ జాన్ తెలిపారు. మర్రి వేముల ఎస్సీ పాలెం మెయిన్ స్కూల్, సింగపల్లి, కుందపల్లి, వెంకటరెడ్డిపల్లి, ఎంద్రపల్లి పాఠశాలలో ప్రధానో పాధ్యాయుల ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతాయని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

తహశీల్దార్‌కు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని తహశీల్దార్ కార్యాలయంలో, నూతనంగా తహశీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ఏ.సురేష్‌ను సోమవారం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. తహసీల్దార్‌కు శాలువా కప్పి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వై వెంకట లక్ష్మీనారాయణ చౌదరి, తెలుగు యువత నాయకులు గోట్ల గట్టు సర్పంచి పిసుకుదేవ్, తెలుగు యువత నాయకుడు ముప్వా కాటమరాజు ,టిడిపి నాయకులు కనకం నరసింహారావు, వెలుగొండ మాజీ చైర్మన్ కాశిరెడ్డి ,నాయకులు జవ్వాజి భూపతి నాయుడు, తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి బయ్యా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆన్లైన్‌లో పేరు ఎందుకు మార్చారు..

వీఆర్వోను నిలదీసిన బాధితులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని తువ్వపాడు గ్రామానికి చెందిన కల్లం కోటయ్య తండ్రి చిన్న బాలయ్య, లక్కిరెడ్డి వెంకటసుబ్బయ్యలకు చెందిన సెటిల్మెంట్ భూమిని, అదే గ్రామానికి చెందిన కల్లం సుబ్బారెడ్డి దగ్గర వీఆర్వో బాబావలి డబ్బులు తీసుకొని, ఆన్లైన్ చేయగా, సుబ్బారెడ్డి ఆయన కోడలైన కల్లం భూలక్ష్మి పేరు మీద ఆన్లైన్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు కల్లం కోటయ్య ,లక్కిరెడ్డి వెంకటసుబ్బయ్యలకు చెందిన సర్వే నెంబర్ 309 12 లో 41 సెంట్లు, 309/2లో ఎకరా ఎనిమిది సెంట్లు భూమి ఎఫ్ఎల్ఆర్ లో మా పేర్లు మీదే ఉండగా, ఈనెల 4వ తేదీన కల్లం భూలక్ష్మి పేరు మీద ఆన్లైన్ చేయడమేమిటని తాసిల్దార్ కార్యాలయం వద్ద విఆర్వో బాబా వలి ని నిలదీసి ప్రశ్నించారు. దీంతో వీఆర్వో ఆన్లైన్ విషయం నాకు తెలియదు అంటూ దాటు వేసే ప్రయత్నం చేశారు. దీంతో బాధితులు బాబావాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు విన్నవించుకున్నారు. మా భూమిని మా పేరు మీదే ఆన్లైన్ చేయాలని కోరారు.

18న జన విజ్ఞాన వేదిక వార్షిక జిల్లా మహాసభలు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్ నందు జన విజ్ఞాన వేదిక పట్టణ కమిటీ సమావేశం పట్టణ గౌరవాధ్యక్షులు చక్కిలం శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్ మాట్లాడుతూ ఆగస్టు 18న మార్కాపురంలో జిల్లా వార్షిక మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కే ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులందరూ మహాసభలకు హాజరు కావాలన్నారు. మండల అధ్యక్షులు కే సుధాకర్ మాట్లాడుతూ మహాసభల సందర్భంగా మ్యాజిక్ షో, సైన్స్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ యూత్ నాయకులు జె.శేఖర్, మద్దిపూడి రామకృష్ణ హాజరయ్యారు.

సూచనలు పరిగణలోకి తీసుకోండి

నారా లోకేష్‌ను కోరిన 'ప్యాప్టో'

విశాలాంధ్ర- ముండ్లమూరు : ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ప్యాప్టో) విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ముండ్లమూరులో జరుగుతున్న వర్కు అడ్జస్మెంట్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఏపీ టి ఎఫ్ యూనియన్ అధ్యక్షులు తిప్పి శెట్టి శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి ఎలీషా, యుటిఎఫ్ అధ్యక్షులు గోగుల కోటేశ్వరరావు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దేవరాజు, వైయస్ఆర్టిఎఫ్ జిల్లా బాధ్యులు రమణారెడ్డి ఆధ్వర్యంలో బహిష్కరించారు. వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 మరియు128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జీవో 53 ప్రకారం పని సర్దుబాటుచేయాలి, పని సర్దుబాటు ప్రక్రియ మండల డివిజన్ స్థాయిలో వరకే పరిమితం చేయాలి, పని సర్దుబాటు చేయనప్పుడు ఉపాధ్యాయుని సొంత మేనేజ్మెంట్‌లో గల ఖాళీలలో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్మెంట్ లో నియమించాలి, 70శాతం పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను పని సర్దుబాటులో ప్రక్రియ నుండి మినహాయించాలి, 2025 ఏప్రిల్ 30 లోపు పదవి విరమణ చేయు ఉపాధ్యాయులను వారి పోస్టులను పని సర్దుబాటు నుండి మిన హాయించాలి, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలి, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జీవో 60 మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలి, ఆరు నుండి పదవ తరగతిలో10 సెక్షన్లు దాటిన సందర్భంలో రెండవ హిందీ, రెండవ పిఎస్ పోస్టులను కేటాయించాలని కోరుతూ పలు డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ కు అందజేశారు. ఎస్కే మస్తాన్ వలి, బి పూర్ణచంద్రరావు, కే సురేష్, దార్ల శ్రీనివాసరావు, బేతపూడి లింగారావు, కే సురేష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బుడం గుంట విజయ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం సర్పంచులు కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం జరిగాయి. ముందుగా గాంధీజీ అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీపీ బుడంగుంట విజయ జడ్పిటిసి దుంపా రమణమ్మ లు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. శానిటేషన్ గ్రామాల అభివృద్ధి తదితర రంగాలపై సర్పంచులు కార్యదర్శులకు రిసోర్స్ పర్సన్స్ ఎం.వెంకటేశ్వరరావు కే.రాధిక ధారా వెంకట్రావు శిక్షణ ఇచ్చారు. ఇన్చార్జ్ ఎంపీడీవో డీఎస్సీ వి.ప్రసాద్ ఈ శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విజయ మాట్లాడుతూ శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని తన ప్రసంగంలో కోరారు. గ్రామపంచాయతీ విధులు పారిశుద్ధ్యం వీధిలైట్ నిర్వహణ గ్రామపంచాయతీల అభివృద్ధికి జరుగు ప్రణాళికలపై శిక్షణలో రిసోర్స్ పర్సన్స్ వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు దర్శి నాగమణి బొడ్డు రామారావు ఇ విజయలక్ష్మి డి రమణ ఏ శైలజ ఆలూరి సుశీల తలారి వెంకట్రావు ఎస్ పుల్లయ్య పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రమైన రాచర్ల పంచాయతీ పరిధిలోని ఫారం గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ టీ మేరీ కుమారి తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి ఈ దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశించే ఎస్సీ విద్యార్థినిలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఈనెల 14వ తేదీ లోపు మాత్రమే ఈ అవకాశం ఉందని ఆమె తెలిపారు. కాబట్టి మండలంలోని ఎస్సీ విద్యార్థినిలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు పాఠశాల ప్రిన్సిపల్ సంప్రదించాలని తెలిపారు.

సర్పంచులకు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : గ్రామాలలో అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపిడిఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానికమండల ప్రజా పరిషత్ కార్యాలయం దోర్నాల ఈ నెల 12వ తేది నుండి 14వ తేది వరకు 3రోజులు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో వీధిలైట్లపై, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : డాక్టర్ యస్. ఆర్.రంగనాథన్ జయంతి వేడుకలను సోమవారం స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయ వార్షికోత్సవ రోజు సందర్భంగా డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటమునకు గ్రంథపాలకుడు డివి సుబ్బారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ కే లక్ష్మీ నాయక్ పూలమాల వేసి ఘనముగా నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి యస్. ఆర్.రంగనాథన్ గ్రంథాలయాలను అభివృద్ధి బాటలో నడిపించుటకు వారు చేసినటువంటి కృషి చాలా గొప్పదిగా వివరించడం జరిగింది. అలాగే వారు పెట్టినటువంటి ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ అని వాటిని గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. తదుపరి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ పంచి ఇంతటితో ఈనాటి కార్యక్రమము ముగించడం జరిగింది. జడ్పీహెచ్ స్కూల్ టీచర్ శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ కే లక్ష్మీ నాయక్, గ్రంథ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి పాల్గొనడం జరిగింది. గ్రంథపాలకుని వందన సమర్పణతో ఈనాటి కార్యక్రమము ముగించడం జరిగింది.

ట్రాఫిక్ కష్టాలు

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణానికి బైపాస్ రోడ్డు ఉన్నప్పటికీ ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. డ్రైనేజీ కాలువలు ఆక్రమించి రేకుల షెడ్లు నిర్మించడం, చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు రోడ్డుకి ఇరువైపులా ఉండటంతో ట్రాఫిక్ సమస్య జటిలమవుతున్నది. గతంలో ఒకసారి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా డ్రైనేజ్ పై ఉన్న రేకుల షెడ్లును తొలగించడం జరిగింది. అధికారుల అలసత్వం వలన రేకుల షెడ్లులు వెలిసాయి. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పోలీసులు లేకపోవటం, ద్విచక్ర వాహనాలను నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడంటే అక్కడ నిలపడం వలన ట్రాఫిక్ కష్టాలు తీరడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అనేక పనుల మీద మండల ప్రజల తో పాటు వరిగుంటపాడు, పీసీ పల్లి, సిఎస్పురం తదితర మండలాల నుండి వేలాదిమంది రోజు పామూరు పట్టణానికి వస్తూపోతుంటారు. దీంతో నెల్లూరు రోడ్డు శేష మహ ధియేటర్ నుండి కనిగిరి రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు, సిఎస్పురం రోడ్డు, కందుకూరు రోడ్డు లలో ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో హేలా షారోన్‌కు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలువురు లిఖిత పూర్వకంగా వినతి పత్రాలు అందజేశారు. స్మశానం పోరంబోకు డొంకను సర్వే చేయించాలని రేపల్లె మండలం నల్లూరి నార్త్ గ్రామానికి చెందిన తోట్టెంపూడి బుచ్చి రామకృష్ణ అర్జీ అందజేశారు. రేపల్లె మండలం నల్లూరి నార్త్ గ్రామానికి చెందిన పుట్లగుంట బుచ్చి రామయ్యతో పాటు మరో నలుగురు కొల్లి శేషు, కృష్ణ 3000 ట్రాక్టర్ల మట్టిని అనుమతి లేకుండా అమ్ముకున్నారని కొల్లి శేషు కృష్ణ అక్రమంగా త్రవ్విన రొయ్యల చెరువులను నిలిపివేయాలని మరొక అర్జీని అందజేశారు. కొల్లి శేషు, కృష్ణ, రొయ్యల చెరువుల సాగు కోసం బోర్ల ద్వారా నీరు తోడుట వలన గ్రామంలోని మంచినీరు ఉప్పు నీరుగా మారుతుందని బోర్లను రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు. రామాలయం గుడికి సంబంధించిన భూమి నందు కంతేటి సాంబశివ రావు మట్టిని అడ్డంగా వేయడం వలన రహదారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని మట్టిని తొలగించాలని రేపల్లె మండలం మోర్‌తోట గ్రామం నుండి దివి మారుతి ఆర్డీవో వినతిపత్రం అందజేశారు. భూ సమస్యలు, రెవెన్యూ సమస్యలు, వివిధ ప్రజా సమస్యలు ఉన్న పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలను రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అందించవచ్చునని ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఐడీపీఎస్ విద్యార్థులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గుంటూరులో ఈనెల 11వ తేదీన నిర్వహించిన రాష్ట్రస్థాయి సిలబం (కర్రసాము) పోటీలకు మండలంలోని పొన్నపల్లికి చెందిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక య్యారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి 14వ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్-11,14,17 విభాగాల్లో గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో డి.వేదాన్స్ చౌదరి, ఎం.తేజస్‌రెడ్డి, వైచేతన్, వై.రాఘవ, ఆర్.షణ్ముఖ, వంశీ, ఎం.మోక్షనాథ్‌లు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. విద్యార్థులను స్కూల్ చైర్మన్ పైనం ఏడుకొండలు రెడ్డి, వైస్‌చైర్మన్ పైనం గణేష్ రెడ్డి, సెక్రటరీ పైనం సాయి రంగారెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు నాంచారయ్య అభినందించా రు. సెప్టెంబర్‌లో గోవాలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

వ్యవసాయ శాఖ అధికారుల క్షేత్ర సందర్శన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వెద పద్ధతి ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతులు కలుపు యాజమాన్యం ఎరువుల యాజమాన్యం సక్రమ పద్ధతిలో నిర్వహించాలని బాపట్ల జిల్లా వనరుల శాఖ రైతు శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అన్నారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అధ్యక్షతన పొలాల క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డాక్టర్ బాల మురళీధర్ నాయక్ డాట్ సెంటర్ శాస్త్రవేత్త జై రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని తెలియజేశారు. మాస్టర్ ట్రైనర్ ఎంటి బాలపాప ద్రవ జీవామృతం ఘనజీవామృతం బీజామృతం తయారీ విధానాలు చేసి చూపించారు. వాటి ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. దాసరి మాధవి పులిగడ్డ ప్రియాంక గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథ పాలకుల దినోత్సవం

విశాలాంధ్ర - చీరాల : గ్రంథాలయ శాస్త్రంలో వినూత్న విధానాలు అవలంభించి కొత్త విధానాలు ప్రవేశపెట్టిన మహనీయులు రంగనాథ్ అని చీరాల శాఖ గ్రంథపాలకురాలు ధనమ్మ అన్నారు.సోమవారం గ్రంథాలయ పితామహులు స్వర్గీయ ఎస్ ఆర్ రంగనాథన్ 132 జయంతి సందర్భంగా చీరాల శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పంచభూతాలకు పంచేంద్రియాలు దీటుగా గ్రంథాలయ శాస్త్ర పంచసూత్రాలను ప్రతిపాదించి వాటి అమలుకు సర్వదా కృషి చేసిన వ్యక్తి రంగనాథ్ అని అన్నారు. అనంతరం ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాల ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొన్నారు.ఈ కార్యక్రమంలోసిండికేట్ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ పి హరిప్రసాద్,ఎస్ సుబ్బరామయ్య,పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

16 నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభం

తహశీల్దార్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు రేపల్లె మండ లంలో గ్రామ రెవెన్యూ సభలు నిర్వహిస్తున్నట్లు రేపల్లె మండలం తహసీల్దార్ ఎం. శ్రీనివాస రావు తెలిపారు. ఈనెల 16న కారుమూరు, పరిసపాడు గ్రామాల్లో ఉదయం 9 నుండి 1 గంటల వరకు సాయంత్రం బేతపూడి గ్రామంలో 2 నుండి 5 గంటల వరకు జరుగుతుందన్నారు. 17వ తేదీ పెటేరులో ఉదయం 9 నుండి ఐదు గంటల వరకు, 19వ తేదీ ఆరవపల్లి ఉదయం 9 నుండి 1 వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందన్నారు. నల్లూరు గ్రామంలో సచివాలయాల వద్ద 20వ తేదీ ఉప్పూడి గ్రామంలో ఉదయం 9 గంటల వరకు 1 గంట వరకు సాయంత్రం ఇసుకపల్లి సచివాలయం వద్ద 2 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందన్నారు. 21వ తేదీ పెనుమూడి గ్రామంలో ఉదయం 9 నుండి 5 గంటల వరకు, 22వ తేదీ చాటగడ్డ ఉదయం 9 నుండి 1 వరకు, కామరాజు గడ్డ 2 నుండి 5 గంటల వరకు, 23వ తేదీ కైతేపల్లి గ్రామంలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు, 24వ తేదీ పోటు మెరక గ్రామంలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు, 27వ తేదీ చోడయపాలెం గ్రామంలో ఉదయం 9 నుండి 5 గంటల వరకు, 28వ తేదీ గంగడపాలెం గ్రామంలో ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 29వ తేదీ సింగుపాలెం విశ్వేశ్వరం గ్రామ సచివాలయాల వద్ద ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు, 30వ తేదీ రేపల్లె పట్టణంలోని వీఆర్వో కార్యాలయ భవనంలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించ బడతాయని ఆయన చెప్పారు. ప్రజలు రెవిన్యూ సభల్లో పాల్గొని రెవిన్యూ భూ సమస్యలపై అర్జీలు అందజేయవచ్చునని తహసీల్దార్ తెలిపారు.

పంచాయతీల అభివృద్ధిపై సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - రేపల్లె : పంచాయతీల రీ ఫ్రెషర్ పై పంచాయతీల అభివృద్ధి విధులు బాధ్యతలపై స్థానిక మండల పరిష త్ కార్యాలయంలో రేపల్లె మండలంలోని సర్పంచులు, కార్య దర్శులకు మూడు రోజుపాటు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమెయ్యాయి. తొలుత మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వ లన కార్యక్రమాన్ని ఇన్చార్జి ఎంపీ డీవో కేవస్ మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచా యతీల విధులు - బాధ్యతలు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 సెక్షన్ 45 46 కామన్ అడ్మినిస్ట్రేషన్ ప్రొసీజర్ సెక్షన్ 44 జీవో ఎంఎస్ నెంబర్ 227 నంబర్ 30లోని రూల్ నెంబర్ 40 41 42 జీవో ఎంఎస్ నెంబర్ 70 410 గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇన్చార్జ్ ఎంపీడీవో గ్రామ కార్యదర్శులకు సర్పంచులకు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ ,గ్రామ పంచాయతీల పాత్ర గురించి, చెత్త సేకరణ పొడి చెత్త వేరు చేయుట వర్మీ కంపోస్ట్ తయారీ మార్కెటింగ్ చేయుట తదితర అంశాలు గురించి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామ పంచాయతీలకు వివిధ కేంద్రా రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక వనరుల లభ్యత అంశాల గురించి ఆయన ఈ శిక్షణా తరగతులలో వారికి వివరించారు. మండ లంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ సీఐకి అభినందనలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణ పోలీసు స్టేషన్ కు సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.అహ్మద్ జానీని టీడీపీ బాపట్ల పార్లమెంటు మహిళా నాయకులు పల్లం సరోజిని మహిళా నాయకులతో కలిసి అభినందనలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో కాగిత నాగభూషణ కుమారి, హైమావతి, ఝాన్సీ, సజ్జా, పద్మ, మస్తాన్‌బి, ఇందు, లుదియా, జయ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుక్కర్ వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ ఈద అంజిరెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని గానుగ పాలెం అంగన్‌వాడీ కేంద్రానికి అంజిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మణికేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ ఈ దా శ్రీనివాసరెడ్డి కుక్కర్ ,స్టీల్ బిందె గ్లాసులను వితరణ గావించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హుస్సేన్ భాష, ఫేమస్ టైలర్ మీరావలి .విప్పర్ల వెంకటేశ్వరరావు అంగన్వాడీ కార్యకర్త పార్వతి అంగన్వాడీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికార ప్రతినిధిగా మద్దులూరి

విశాలాంధ్ర - చీరాల : యువత ఆలోచనలతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని నేటి యువత రాజకీయా లలోకి వచ్చి తమదైన శైలిలో ముందుకు సాగాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధిగా మద్దులూరి మహేంద్రనాథ్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే మాల కొండయ్య సోమవారం ఆదేశాలు జారీ చేశారు.నేటి నుండి చీరాల నియోజకవర్గ స్థాయి టీడీపీ కార్యక్ర మాలు నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి మహేంద్రనాథ్ దోహదపడాలని తెలియజేసారు.

కలెక్టరేట్‌లో అర్జీదారుల సేవలో రెడ్ క్రాస్ సొసైటీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా కలెక్టరేట్ అర్జీ దారుల సేవలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అందించడానికి ముందు ఉంటుందని సీనియర్ సభ్యుడు అల్లం గోపీకృష్ణ పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల ఇవ్వడానికి వచ్చే వారికి అల్పాహార పంపిణీ చేస్తున్నామన్నారు. చైర్మన్ నారాయణ భట్టు, డి వి రమణ బాబు, బూర్లె రామ సుబ్బారావు, శ్రీ రామశర్మ, శ్రీ రామ చంద్ర మూర్తి పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవహన కల్పించేందుకు 'మీకు తెలుసా'

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు మీకు తెలుసా ప్రచార కార్యక్రమంలో భాగంగా పివిఎస్ కె కాలేజ్, సుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ స్కూల్ చైర్మన్ అండ్ కరస్పాండెంట్ ప్యార్లీ సునీల్ కుమార్, కాలేజీ విద్యార్థులు ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ఏపీ శాక్స్ సిఎం జానీ బాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ హెచ్ఐవి పై విద్యార్థులకు పలు జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు. హెచ్ఐవి లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలల పాటు ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 11 వ తేది వరకు న్యాకో నేతృత్వంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. మీకు తెలుసా రాష్ట్ర స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఈనెల 12న రాష్ట్ర రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి సూచనల ప్రకారం గ్రామసిరి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసిరి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ మనం పోరాడ వలసింది రోగితో కాదు వ్యాధితో అని కొన్ని ముఖ్యమైన విషయాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామసిరి ప్రోగ్రాం మేనేజర్ వెంకట్రావు, డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ షేక్ బాజీ, ఐసీటీసీ స్వాములు కౌన్సిలర్, పిపిటిసి కౌన్సిలర్ నాగ రాజకుమారి, గ్రామసిరి సిబ్బంది నర్సింగ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రైయిన్‌కు ఎమ్మెల్యే వేగేశన శంకుస్థాపన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని కోదూరు గ్రామంలో నిర్మించునున్న సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు సోమవారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గ్రామాల్లో పూర్తి స్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అఫ్జల్, గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్, మండలంలోని అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పైని కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చందోలు నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఆర్.స్వామి శ్రీనివాస్ ను సోమవారం పోలీస్ స్టేషన్లో టీడీపీ మండల కన్వీనర్ అఫ్జల్, టీడీపీ నాయకులు వెంకటపతి రాజు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఖాసీం, సాగర్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఎస్ఐకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అలాగే అసాంఘిక కార్యకలాపాల కట్టడికి కృషి చేయాలని వారు ఎస్ఐను కోరారు.

క్విట్ ఇండియా ఉద్యమంలో బాపట్ల ది అద్వితీయ పాత్ర

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : క్విట్ ఇండియా ఉద్యమంలో బాపట్ల అద్వితీయ మైన పాత్రను పోషించిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. 82వ క్విట్ ఇండియా దినోత్సవ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో సోమవారం మండల కార్యాలయం వద్ద గల స్వాతంత్ర సమరయోధుల శిలాఫలకం వద్ద ఆనాటి నాయకులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల వాసులు పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారన్నారు. నాయకులు కోర్టులో సబ్ జడ్జి కుర్చీలో కూర్చుని బాపట్ల స్వతంత్ర పట్టణమని ప్రకటించారని పేర్కొన్నారు. ఉద్రిక్తమైన జన సమూహాలు రైల్వే స్టేషన్ పై దాడిచేసి, ఇన్సులేటర్లను, టెలిగ్రాఫ్ స్తంభాలను పగల గొట్టారన్నారని ఈ సందర్భంలో పలువురు నాయకులు అరెస్ట్ అయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తహసీల్దార్ కృష్ణకాంత్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, కరుమూరి అంజనేశ్, పమిడి భాస్కరరావు, గొలపల శ్రీ నివాసరావు, హనుమన్న, బి. బాబు రావు, టీ భాస్కరరావు, బాలకోటేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, హరినాథ్ బాబు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని మొదటి రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల ఆదాయాన్ని పెంచడానికి ప్రణాళిక బద్ధంగా సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో కలిసి పని చేయాలని చెప్పారు. గ్రామాల్లో వీధిలైట్ల సమస్యలు రాకుండా చూడాలని, గ్రామాలలో త్రాగునీటి సమస్యలు రాకుండా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో డి.వెంకట రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, మండలంలోని సర్పంచు లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రథాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని తూర్పు సత్రంలో నూతనంగా నిర్మిస్తున్న భావన్నారాయణ స్వామి వారి రథాన్ని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించి త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని రథం నిర్మాణ కాంట్రాక్టర్‌కు తెలిపారు. తూర్పు సత్రంలో జరుగుతున్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వారి రథం పనులను సోమవారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, మంద పాటి ఆంధ్రయ, శ్రీనివాస్‌కుమార్, చేజర్ల సతీష్, అల్లం గోపి కృష్ణ, నటరాజన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గౌరీ శంకర్‌కు డాక్టరేట్, భారత్ సేవారత్నం అవార్డు

విశాలాంధ్ర - నిజాంపట్నం : హైదరాబాద్ లోని సిటీ కల్చరల్ సెంటర్ లో ఆదివారం జరిగిన మనం ఫౌండేషన్ వారి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో నిజాంపట్నంకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కాళేపల్లి గౌరీ శంకర్ గౌరవ డాక్టరేట్, భారత్ సేవారత్నం - 2024 అవార్డును యువ సినీ హీరో కిరణ్‌కుమార్, సినీ ప్రముఖులు ఎం.ఆర్ చౌదరి, మూసా అలీఖాన్, మొదలగు వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈయన ఇప్పటి వరకు పేదలకు 2118 ఉచిత శుక్లము కంటి ఆపరేషన్లు చేయించినందుకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వాసవిక్లబ్, సమరసత సేవా ఫౌండేషన్ సంస్థల ద్వారా రకరకాల సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు, ఉచితంగా మోటివేషన్ క్లాసెస్ చెప్పున్నందుకు, అలాగే ఈయన చేసిన పలు రకాల సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ వారు కాళేపల్లి గౌరీ శంకర్‌కు గౌరవ డాక్టరేట్, భారత సేవా రత్న - 2024 అవార్డు లను అందజేశారు. గౌరవ డాక్టరేట్, సేవా రత్న - 2024 అవార్డు అందుకున్న గౌరీ శంకర్ ను నిజాంపట్నం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు కలిసి అభినందించారు.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్సు 1&5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం : 105/2021

భైరెడ్డి జయరామిరెడ్డి - వాది

వర్సెస్

షేక్ జరీనాబేగం - ప్రతివాది

టు,
షేక్ జరీనాబేగం, భర్త లేటు అబ్దుల్ షుకూర్, వయస్సు 60సం॥లు, గృహిణి, సాకిన్ : డోర్ నెం. 17-5-27, ఇస్లాంపేట, తెనాలి గ్రామం & మండలం, గుంటూరు జిల్లా గారికి

పై నెంబరు దావా పరిహారములు పొందగోరి వాది మీపైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకాక్షేపణలున్నచో తేది : 22-8-2024 ఉదయం 10.30గం॥లకు మీరు స్వయంగాగాని, ప్లీడరు ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది, లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెల్సుకొనేది.

వాయిదా తేది : 22-8-2024

// బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు //
డి. అబ్దుల్ ఫయాజ్,
వాదితరపు అడ్వకేట్, కనిగిరి- ప్రకాశంజిల్లా
కనిగిరి, ది.1-8-2024

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్సు 1&5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం : 41/2022

షేక్ కూటగుండ్ల షంషూర్ @ షేక్ షంషూర్ - వాది

వర్సెస్

షేక్ కూటగుండ్ల అహమ్మద్ @ షేక్ అహమద్ - ప్రతివాది

టు,
షేక్ కూటగుండ్ల అహమ్మద్ @ షేక్ అహమద్, తండ్రి ఖాజా రంతుల్లా, వయస్సు 61సం॥లు, వ్యాపారం, సాకిన్, డోర్ నెం. 2-115-1ఎ, సిండికేట్ బ్యాంక్ దగ్గర, నెల్లూరు రోడ్డు, పామూరు గ్రామం మండలం, ప్రకాశంజిల్లా గారికి,

పై నెంబరు దావా పరిహారములు పొందగోరి వాది మీపైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకాక్షేపణలున్నచో తేదీ: 12-9-2024 పగలు 10.30గం॥లకు మీరు స్వయంగాగాని, ప్లీడరు ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది, లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెల్సుకొనేది.

వాయిదా తేది : 12-9-2024

// బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు //
డి. అబ్దుల్ ఫయాజ్,
వాదితరపు అడ్వకేట్, కనిగిరి- ప్రకాశంజిల్లా
కనిగిరి, ది.1-8-2024

బహిరంగ వేలం ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో : ఒంగోలు
ఇ.పి.నెం.01/2023, ఓ.ఎస్.నెం.49/2017

వేటూరి రామకృష్ణ - డిక్రీ హోల్డర్

వర్సెస్

షేక్ సందాని - జడ్జిమెంట్ డెటార్

ఈ నెంబర్లులో డి.హెచ్.ఆర్. దావా బాకీ కొరకు దావా వేసిన డిక్రీ దర్శిలా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలమునకు తెచ్చియున్నారు. దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని బహిరంగ వేలము జరిపించుటకు కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చినందున సదరు ఆస్తిని తేది. 28-8-2024 ఉదయం 10.30గం॥లకు పై కోర్టువారి సమక్షమున వేలము నిర్వహించ బడును. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై తేదీన పై కోర్టు వారివద్ద బహిరంగ వేలము జరుగును. కనుక ఆసక్తి కలిగిన వారు పాల్గొనవలసినది.

షెడ్యూలు : ప్రకాశంజిల్లా- జిల్లా రిజిస్ట్రేషన్ - సంతనూతలపాడు - సబ్- రిజిస్ట్రేషన్ పేర్నమిట్ట- సర్వే నెం.108/4-విస్తీర్ణం-439.2 చ.అడుగుల ఖాళీ స్థలంకు హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: మంతెన శివరామరాజు భూమి, పడమర : దేవరపల్లి సాయిరామిరెడ్డి వగైరాల భూమి, ఉత్తరం : రోడ్డు.

డి.హెచ్.ఆర్. విలువ : రూ.20,00,000/-
కోర్టు అమీనా విలువ : రూ.30,00,000/-
మార్కెట్ విలువ : రూ.26,35,200/-.
వేలము జరుపు తేది : 28-8-2024
తదుపరి వాయిదా తేది : 04-09-2024.
"శ్రీయుత కోర్టువారి అనుమతితో"

యదవల్లి రమేష్, ఉయ్యూరి వెంకటేశ్వర్లు,
న్యాయవాదులు, ఒంగోలు

ఉపాధ్యాయుల సర్దుబాటు కౌన్సిలింగ్ బహిష్కరణ

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(ఫ్యాప్టో) పిలుపుమేరకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ లో అనేక అసంబద్ధ నిర్ణయాలు ఉన్నందున సోమవారం మండల కేంద్రాలలో జరిగే టీచర్స్ వర్క్ అడ్జస్ట్మెంట్ కౌన్సిలింగ్ ను బాయ్ కాట్ చేస్తూ ఫ్యాప్టో తరఫున చీరాల మండల ఎంఈఓ పి సుబ్రహ్మణ్యేశ్వరరావుకి మెమోరాండం అందజేశారు. చీరాల మండలంలో సింగిల్ టీచర్ గా ఉన్న ఉపాధ్యాయులు సెలవులు పెట్టినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ఎంఈఓ అంగీకరించారు.ఈ సందర్భంగా ఫ్యాప్టో ప్రతినిధులు మాట్లాడుతూ జీవో 117 రద్దుచేసి జీవో 53 మేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని మండల పరిధిలోని ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో ప్రతినిధులు శ్రీనివాసరావు, అమర్నాథ్, యేసురత్నం, బిక్షాలు,ప్రభాకరరావు, సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, వెలుగొండ రెడ్డి,సయ్యద్ జానీ భాష , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన వంశీ, షాలెం, రాజేంద్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పట్టణ సీఐ ఆర్.అహ్మద్ జానీని సోమవారం టీడీపీ యువ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.టీడీపీ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ,, బాపట్ల పట్టణ 33వ వార్డు పార్టీ ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెంరాజు, ఎస్.ఆర్ ఎంటర్ప్రైజెస్ అధినేత సిద్దాబత్తిన రాజేంద్ర, జోగి వేణు, జాన్సన్, యాకోబులు సీఐకి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ముత్తుములకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పందిళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, పాపాయిపల్లి(మెయిన్) పాఠశాలలకు చెందిన స్కూల్ మేనేజ్ మెంట్ కమిటి ఛైర్మన్లు ముక్కు కృష్ణంరాజు, నీలంరాజు నారాయణలు సోమవారం గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి స్కూల్ మ్యానేజ్మెంట్ కమిటీ ఛైర్మన్లుగా తమకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆవుల శ్రీనివాస రెడ్డి, యర్రంశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన యువనేత మాగుంట రాఘవరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు: ఎస్పీ దామోదర్‌ను టీడీపీ యువనేత మాగుంట రాఘవరెడ్డి కలిశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాద పూర్వ కంగా కలిసి పలు సమస్యలపై మాగుంట చర్చించారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం
-ఎస్సై రమేష్‌బాబు

విశాలాంధ్ర-పీసీపల్లి : మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని స్థానిక ఎస్సై టి రమేష్ బాబు అన్నారు. మాదకద్రవ్యాల నివారణలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ అధికారులు సిబ్బంది విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐటి రమేష్ బాబు కళాశాల ప్రిన్సిపల్ సూరా విజయశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల్లో కౌలు రైతుల అవగాహన సదస్సులో గుర్తించిన కౌలు రైతులకు 3472 మందికి కౌలు కార్డులు పంపిణీ చేస్తున్నట్లు కనిగిరి డివిజన్ వ్యవసాయ ఉపసంచా లకులు ఐవి రమణ సోమవారం తెలిపారు. సిఎస్పురం మండలంలో 633 మందికి, హనుమంతునిపాడు 576 వెలిగండ్ల 463 పామూరు 699 కనిగిరి 815 పీసీ పల్లి 286 మంది కౌలు రైతులకు కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కవులు గుర్తింపు కార్డులు కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రంలోని విఆర్ఓతో గాని వ్యవసాయ సహాయకులను సంప్రదించి కార్డును పొందాలన్నారు. కౌలు రైతులకు ఈక్రాప్ చేసుకుంటే పంటల భీమా, పంట నష్టం పరిహారం ,వడ్డీ లేని రుణాలు, అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులని తెలిపారు. రైతులకు సమస్యలు ఉంటే దగ్గర్లోని వ్యవసాయ అధికారిని సంప్రదించి సందేహాలకు నివృత్తి చేసుకోవాలన్నారు.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు, స్వీపర్లకి గత పది సంవత్సరాల నుంచి పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే మంజూరు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ కలెక్టర్ జె. వెంకటమురళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన వారు ప్రభుత్వ స్కూల్స్‌లో ఆయా లు, స్వీపర్స్‌గా పని చేస్తున్నారనన్నారు. అధికా రులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు చెప్పిన ప్రతి పనిని నిజాయితీగా పనిచేస్తున్నారని కాని వీరికి ప్రస్తుతం రూ.6000గా ఇచ్చే జీతాలు గత 5 నెలల నుంచి ఇప్పటికి ఇవ్వలేదన్నారు. కోవిడ్ 2019 సమయంలో ఆరు నెలల జీతాలు ఇవ్వలే దన్నారు. సమస్యలు పరిష్కరించి ఆయాలు, స్వీపర్ గా పని చేస్తున్న వారికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి వివరించారు. 2024 సం మార్చి నుంచి జూలై నెల వరకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని కోవిడ్ సమయంలో ఆగిన 6 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలన్నారు. ప్రభుత్వ స్కూల్ ఆయాలు పారిశుద్ధ కార్మికులు మాదిరిగా అదే పని చేస్తున్న వీరిని ఆప్కాస్‌లో చేర్చి వారి మాదిరి జీతభత్యాలు ఇవ్వాలన్నారు. జీవో నెం. 108 ప్రకారం రూ. 11,500 ల జీతం ఇప్పించా లన్నారు. ప్రభుత్వ స్కూలు ఆయాలు అందరికి ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ స్కూల్ ఆయాలు అందరికి గుర్తింపు కార్డులు పియఫ్,ఇయస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.స్కూల్ అటెండర్లు ద్వారా చేయు పనిని ఆయాల ద్వారా చేయించుటను ఆపాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. జిల్లా కన్వీనర్ జి సుజాత, షేక్ ముంతాజ్, మేరి కుమారి,దేవి, అజ్జుస్సు, శ్యామల,ఝాన్సీ తదితులు పాల్గొన్నారు.

యువకుని హత్య కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర - చీరాల : చీరాల మండలం ఈపురుపాలెం ఈసుబ్ నగర్‌కు చెందిన సయ్యద్ అమీన్ ఆరిఫ్ (18) హత్య చేసిన నింది తులను చీరాల పట్టణ 2టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. హతుడి స్నేహితుడు కొండూరి సత్య మనోజ్ ఫిర్యాదు మేరకు చీరాల రెండవ పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశామని,జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, ఆరుగురు సిఐలు,8 మంది ఎస్ఐలు,డెబ్బై మంది పోలీస్ సిబ్బందితో ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసును చేధించామని జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ అన్నారు. సంచలనం కలిగించిన ఆదినారాయణపురంలో జరిగిన ముస్లిం యువకుడి హత్య కేసుకు సంబంధించి వివరాలను అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ సోమవారం రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో తెలియజేశారు.ఈ సందర్భంగా విఠలేశ్వర్ మాట్లాడుతూ యువకుడి హత్య గురించి తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ తుషార్ డూడి స్వయంగా నేర స్థలన్ని సందర్శించి, క్షుణ్ణంగా పరిశీలించారని హత్య కేసును త్వరితగతిన ఛేదించేందుకు బృందాలను నియమించారన్నారు.ఎస్పీ ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో,చీరాల డిఎస్పీ పర్యవేక్షణలో హత్య కేసు దర్యాప్తు సాగించిన చీరాల టూ టౌన్ సిఐ జిసోమశేఖర్ ప్రత్యక్ష సాక్షులు,హతుడి కుటుంబ సభ్యులు,ఇతర సాక్షులు చెప్పిన సమాచారం ఆధారంగా,నేర స్థలన్ని పరిశీలించి,భౌతిక సాక్ష్యాధారాలను పరిగణలోకి తీసుకొని,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరానికి పాల్పడిన మొత్తం 8 మంది ముద్దాయిలలో మల్లె సందీప్ ప్రసన్న కుమార్,గరిక మహేంద్ర ,షేక్ జిలాని,షేక్ మహమ్మద్ రియాజ్,పాశం లక్ష్మీనారాయణ, దేవ రకొండ శ్రీనివాసరావులను సోమవారం సా యంత్రం ఆరు గంటలకు మధ్యవర్తుల సమక్షంలో ఆరుగురు నిందితులను చీరాల - ఓడరేవు రోడ్డులో బుర్లవారిపాలెం రోడ్డు వద్ద వున్నా ప్లాట్ల దగ్గర అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన కత్తిని,స్వాధీనం చేసుకున్నామని మరో ఇద్దరు నిందితులు అంగడి సుకుమార్,కర్రెద్దుల వంశీల ను అరెస్టు చేయవలసి ఉందన్నారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులని త్వరలో పట్టు కుంటామని,వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్ష్యాధారాలను, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సేకరించిన ఆధారాలు ఒకదానికొకటి క్రోడీకరించుకొని సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిలపై చార్జి షీట్ దాఖలా చేసి న్యాయస్థానంలో ముద్దాయిలకు కఠినమైన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన అడిషనల్ ఎస్పీ టి పివిఠలేశ్వర్ ని,చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, చీరాల రెండవ,ఒకటవ పట్టణ,చీరాల రూరల్, ఇంకొల్లు, అద్దంకి రూరల్,బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ లను,8 మంది ఎస్ఐ లను, స్పెషల్ టీమ్ లను,సిసిఎస్ సిబ్బందిని, జిల్లా ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు.

సర్పంచ్,కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాలు లో పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు శిక్షణా కార్యక్రమం ఎంపీపీ తులసమ్మ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామపంచాయతీల ను ఏ విధంగా బలోపేతం చేయాలి సర్పంచుల అధికార అధికారాలను గురించి పంచాయతీలను ఆర్థికంగా బలోపితం చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకో వాలి,గ్రామాల్లో పరిసరాలను ఏ విధంగా పరిశుభ్రపరచుకోవాలి,అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈరోజు నుండి మూడు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి ,ఈ ఓ ఆర్ డి బి విజయలక్ష్మి ,కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

హర్‌గర్ తిరంగా జాతీయ జెండా

విశాలాంధ్ర-దర్శి : పట్టణంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు సోమవారం జాతీయ జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీ దర్శి పురవీధుల నుంచి గడియార స్తంభం వరకు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి అసెంబ్లీ కన్వీనర్ మాదపాకుల శ్రీనివాసులు కో కన్వీనర్ తిండి నారాయణరెడ్డి యువమోర్చ ప్రకాశం జిల్లా కార్యదర్శి రామాంజి అనిల్ పట్టణ అధ్యక్షుడు గురు అర్జున్ రావు రూరల్ మండల అధ్యక్షుడు కాకర్ల నాగసాయి ప్రధాన కార్యదర్శి కోటి ఆంజనేయులు పొన్నం శ్రీనివాసులు అచ్యుత శరత్ రాజా ప్రతాప్ గంగిరెడ్డి పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

'ప్రతి చుక్క - ఎక్కువ పంట' పథకం అమలుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు: దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో "ప్రతి చుక్క ఎక్కువ పంట" పథకం అమలు, లక్ష్యాలు, విజయాలు, కరువు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి మరియు పథక లాభా లపై అవగాహన గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు.దీనికి కేంద్ర వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ శాఖ సహాయక మంత్రి రాంనాద్ ఠాకూర్ సమాధానమిస్తూ వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థం పెంపు లక్ష్యంతో, పంట ఉత్పాదకత ఆదాయాన్ని పెంచుటకు సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతను ప్రోత్సహించుటకు మరియు రైతుల కు అవగాహన కల్పించుటకు ప్రభుత్వం "ప్రతి చుక్క - ఎక్కువ పంట" పథకాన్ని 2015-16 నుండి రాష్ట్ర కృషి వికాస్ యోజన క్రింద అమలు చేయుచున్నదని తెలిపారు. ఈ పథకంలో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతతో, గత 5 సంవత్స రాలలో దేశం మొత్తంలో 48,02,579 మంది రైతుల 53,68,297 హెక్టార్ల భూమి వినియో గంలోకి రాగా, ఆంధ్రప్రదేశ్ లో 2,73,888 మంది రైతుల 3,09,111 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. కాగా ప్రకాశం జిల్లాలో 31,384 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు.నీతిఆయోగ్ సంస్థ అధ్యయనం ప్రకారం పొలంలో నీటి విని యోగ సామర్థ్యం, పంట ఉత్పాదకత, ఉపాధి అవ కాశాల సృష్టి , రైతుల ఆదాయం పెంపు వంటి జాతీయ ప్రాధాన్యతలు ఉన్నాయని తెలిపారు. నీటి కొరత మరియు భూగర్భ జలాలు లేని మైదాన ప్రాంతాల్లో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికత విని యోగానికి ప్రాధాన్యతను ఈ పథకం ఇస్తుందని కృషి విజ్ఞాన్ కేంద్రాలు రైతులకు పలు పంటలపై శిక్షణతో పాటు క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి సమ ర్ధవంత నీటిపారుదల పద్ధతులు మరియు సాంకేతి కతను తెలియజేస్తాయని తెలియజేశారు.

రేపు విజయవాడలో ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమం

- పరుగులు తీయనున్న నేషనల్ మారథాన్ యార్లగడ్డ

విశాలాంధ్ర - రేపల్లె : జాతీయ క్రీడాకారులకు కనులు విందుగాంచిన పారిస్ ఒలింపిక్ క్రీడాకారులు స్వర్ణ పథకాలు సాధించి వారి గమ్యాలకు తరలి వెళుతున్న క్రీడాకారులకు ఒలింపిక్స్ వీడ్కోలు ముగింపు కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహిస్తున్నట్లు నేషనల్ మారథాన్ యార్లగడ్డ వెంకటేశ్వరావు చెప్పారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి - వారధి మీదగా మంగళగిరి టీడీపీ సెంట్రల్ పార్టీ కార్యాలయం వరకు పోలీస్ బందోబస్తు నడుమ పరుగులు తీయనన్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా డీజీపీ ద్వారకా తిరుమలరావును కలిసి ఒలింపిక్స్ వీడ్కోలు ఇన్విటేషన్‌ను యార్లగడ్డ డీజీపీకి అందజేశారు.70 సంవత్సరాల వయసు మీద పడినా, అలుపెరగని పరుగుల పోరాటం చేస్తూ యువతను ఉత్తేజపరుస్తూ ఇప్పటికే రెండు లక్షల కిలోమీటర్ల పైగా మారథాన్ రన్ చేసి అవురా అనిపించుకుంటున్న పరుగుల వీరుడు యార్లగడ్డ వెంకటేశ్వరరావును డీజీపీ ద్వారకా తిరుమలరావు అభినందించారు. ఈ కార్యక్రమానికి వందలాదిమంది యువకులైన క్రీడాకారులు, వాకర్స్, పోలీసులు, యార్లగడ్డ వెంకటేశ్వరరావుకు సపోర్టుగా పరుగులు తీయనునట్లు ఆయన చెప్పారు.

అసంబద్ధంగా ఉన్న పని సర్దుబాటును రద్దు చేయాలి

విశాలాంధ్ర - చీరాల : అసంబద్ధంగా ఉన్న ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను రద్దు చేయాలని ఎస్టీయూ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం చీరాల మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడిన తర్వాత ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిర్వహించాలని,జీవో 117 ను రద్దు చేయాలని,ఉన్నత పాఠశాలలో రెండు మీడియంలు కొనసాగించాలని అన్నారు.ఉన్నత పాఠశాలల్లో ఒక డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలని,30 శాతం ఇంటీరియర్ రిలీఫ్ ప్రకటించి, యాప్‌ల భారం తగ్గించాలని అన్నారు.ప్రతి సంవత్సరం లెసన్ ప్లాన్ రాసే విధానం తీసేయాలని,తల్లికి వందనం కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు ప్రభాకరరావు, చీరాల మండల బాధ్యులు యేసురత్నం,వెంకటేశ్వర్లు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా ప్రద్యుమ్నకుమార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - పర్చూరు : జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పర్చూరు ఎంపీడీవో గా ప్రద్యుమ్న కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులు షేక్ గౌస్ మొహుద్దీన్ అలీ, కొసనా సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది నారాయణరావు, భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో కు అభినందనలు తెలిపారు.

పంచాయతీ ఆదాయ వనరులను పెంచాలి

విశాలాంధ్ర - పర్చూరు : పంచాయతీ ఆదాయాన్ని పెంచటానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఈవోఆర్డి రామకృష్ణ తెలిపారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. వీధిలైట్ల సమస్య రాకుండా చూడాలని, గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి షేక్ గౌస్ మొహిద్దిన్ అలీ, సర్పంచులు, కార్యదర్శులు ఉన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

■కలెక్టర్‌ను కోరిన వర్కింగ్ జర్నలిస్టులు

■ప్రైవేటు విద్యాసంస్థలు, జర్నలిస్టు ప్రతినిధులతో సమావేశానికి కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర - చీరాల : బాపట్ల జిల్లాలో వివిధ ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా సంస్థలలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు కుటుంబాలలోని పిల్లలకు ప్రైవేట్ హైస్కూల్స్ , కాలేజీల్లో 50 శాతం ఫీజు రాయితీ, 15 శాతం సీట్లు కేటాయింపుకు అవకాశం కల్పించాలని సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జేవి మురళిని వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినతి పత్రం అందజేశారు.బాపట్ల జిల్లాలో వివిధ ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా సంస్థలలో అనేకమంది పేద జర్నలిస్టులు విధులు నిర్వహించుచున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓబీసీ వర్గాలకు చెందిన జర్నలిస్టుల పిల్లలకు సీట్లు కేటాయింపుతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో రాయితీ ఇప్పించేందుకు చర్యలు చేపట్టవలసినదిగా వర్కింగ్ జర్నలిస్టులు కలెక్టర్‌ను కోరారు. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు అక్రిడేషన్‌ను ప్రామాణికం లేకుండా అందరు జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు స్కూల్స్,కాలేజీలలో జర్నలిస్టు పిల్లలకు రాయితీ కల్పించు విధంగా తగు చర్యలు చేపట్టి జిల్లాలోని జర్నలిస్టులకు సహాయ సహకారములు అందించమని వర్కింగ్ జర్నలిస్టులు కలెక్టర్లను కోరారు.వర్కింగ్ జర్నలిస్టుల అభ్యర్ధన మేరకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యాసంస్థల ప్రతినిధులు, ఎలక్ట్రాన్ అండ్ ప్రింట్ మీడియా ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన పిల్లలకు ఫీజు సీట్లు కల్పించే విషయంలో సహకారం అందించే విధంగా తగు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో అఫీషియల్ మీడియా కోఆర్డినేటర్ ఎన్ నాగార్జున, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ధనరాజ్, నారాయణ, స్టాలిన్,శ్రీకాంత్, గుమ్మడి సూర్య ప్రకాష్, బొల్లాపల్లి బెన్ని బాబు, సిహెచ్ వి సుబ్బారావు,అనిల్ తదితరులు ఉన్నారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ మొర్ల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణా నదికి వరద ఉధృతి నిలకడగా కొనసాగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ మొర్ల శ్రీనివాసరావు అన్నారు . మండలంలోని పెనుమూడి కృష్ణానది సంబంధిత అధికారులతో కలిసి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది పుష్కర్ ఘాటు వద్ద రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశామని, ఎప్పటికప్పుడు వరదపై సమాచారం తెలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు.వరద ఉధృతి విపరీతంగా ఉండటం వలన పర్యాటకులు వరదను చూసేందుకు తండోపతండాలుగా తరలి వస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు .కృష్ణా నదిలోకి పడవలు ద్వారా ప్రజలు ఎవరు నదిలోనికి వెళ్ళరాదని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .కృష్ణా నది కరకట్ట వెంట ఉన్న గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ఉధృతి నిలకడగానే ఉందని ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. రెవెన్యూ ,పోలీస్, పంచాయతీరాజ్, కృష్ణానది నది పరి వాహక ప్రాంత అధికారులు వీఆర్ఏలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - బల్లికురవ : వర్షాలు కురుస్తుండడంతో గ్రామాలలో పారిశుధ్యం పై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో హనుమ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమం పై శిక్షణ తరగతులు నిర్వహించారు.

పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర - యద్దనపూడి : పంచాయతీల రీ ఫ్రెషర్ పై పంచాయతీల అభివృద్ధి విధులు-బాధ్యతలు గురించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు కార్యదర్శులకు మూడు రోజుపాటు శిక్షణ తరగతులు ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. తొలుత మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు సర్పంచు లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక గ్రామ పంచాయతీలకు వివిధ కేంద్రా రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక వనరుల లభ్యత అంశాల గురించి ఆయన ఈ శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ రాజా

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించక పోవడం విచారకరమని మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బి.దిలీప్ రాజా అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మొదట్లో మద్రాసులో ఉండే సినీ పరిశ్రమ పూర్తిగా హైదరాబాదు ఆడటానికి అప్పుడే ప్రభుత్వాలు ఎన్నో రాయితీలు మౌలిక సదుపాయాలు కల్పించిందన్నారు. అలాగే స్టూడియో నిర్మాణానికి నటీనటులు సాంకేతిక నిపుణుల వివిధ విభాగాలకు చెందిన వారికి నివాస స్థలాలు రాయితీలు అందివ్వటం ద్వారా హైదరాబాదులో స్థిర నివాసం ఏర్పరుచుకుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం కూడా సినీ పరిశ్రమకు నిర్మాణానికి స్టూడియోలకు రాయితీలు ప్రకటించినప్పుడు కొంతమేర పరిశ్రమ ఇక్కడకు మారడానికి ఆస్కారం ఉంటుందన్నారు. సినీ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం లాంటిదని ఆయన అన్నారు. ప్రతి తెలుగు సినిమాలు 40 శాతం మేర రాష్ట్రంలో షూటింగ్‌లో జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అలాంటి చిత్రీకరణ జరుపుకున్న సినిమాలకు 25 లక్షల రూపాయలు ప్రకటించాలన్నారు. అలాగే చిన్న సినిమాలకు రాష్ట్రంలో సినిమా థియేటర్లు దొరికే పరిస్థితి లేదన్నారు. మూడు నుండి ఐదు కోట్ల బడ్జెట్ మేర నిర్మించిన చిత్రాలకు ప్రభుత్వం చేయూత ఇవ్వాలన్నారు.అలాగే వారికి మల్టీప్లెక్స్‌లలో ప్రదర్శనకు అనుమతినివ్వాలని దానికి అనుగుణంగా సినీ పెద్దలతో చర్చించాలన్నారు. సినీ టీవీ రంగాలు రాష్ట్రంలో షూటింగులు నిర్వహించుకుంటే రాష్ట్రానికి ఆదాయంతో పాటు వారికి కూడా నిర్మాణంలో నియంతగ్గుతుందన్నారు. ప్రభుత్వం సినీ పెద్దలతో చర్చించి వారికి కావలసిన రాయితీలు మౌలిక వసతులపై ఒక నిర్ణయం తీసుకొని పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ లో, స్థిరపడేలా చూడాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు ఏ.శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.